మధువనం ఆత్మలందరూ శక్తిశాలి ఆత్మలు కదా! అలసిపోని సేవ యొక్క పాత్రను అభినయించారు. మరియు స్వఅధ్యయనం యొక్క పాత్రను కూడా అభినయించారు. సేవలో శక్తిశాలి అయ్యి అనేక జన్మల భవిష్యత్తు మరియు వర్తమానం తయారుచేస్తారు. కేవలం భవిష్యత్తు కాదు కానీ వర్తమానం కూడా వారి పేరు ప్రసిద్ధంగా ఉంది. వర్తమానం కూడా తయారు చేసుకున్నారు. భవిష్యత్తు కూడా జమ చేసుకున్నారు. అందరూ శారీరక విశ్రాంతి తీసుకున్నారు. ఇప్పుడు మరలా సీజను కోసం తయారయ్యారు. సీజన్‌లో జబ్బు ఉండకూడదు. అందువలన ఇది కూడా కర్మల ఖాతా పూర్తి చేసుకున్నారు.

వచ్చినవారందరికీ లాటరీ లభించింది. రావటం అంటే కోటానుకోట్లు జమ అవ్వటం. మధువనంలో శరీరం మరియు ఆత్మ రెండింటికీ రిఫ్రెష్‌మెంట్ (విశ్రాంతి) ఉంటుంది.

## బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా సిద్ధుల యొక్క ప్రాప్తి..... 19-11-84

"సదా అచంచలంగా స్థిరంగా ఉండండి." అనే వరదానాన్ని ఇచ్చే శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈ రోజు విశ్వ రచయిత తన యొక్క శ్రేష్ట రచన లేదా రచన యొక్క పూర్వ ఆత్మలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న పూర్వాత్మలు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. పూర్వాత్మల ఆధారంగానే విశ్వం యొక్క సర్వాత్మలకి మరియు శాంతి లభిస్తుంది మరియు లభించాలి. అనేకాత్మలు పూర్వాత్మలను శాంతిదేవ్ అంటూ స్మృతి చేస్తున్నారు. అటువంటి సమయంలో శాంతిదేవ్ ఆత్మలు మాష్టర్ శాంతి సాగరుడు, మాష్టర్ శాంతి యొక్క సూర్యుడు తమ శాంతి కిరణాలను, శాంతి అలలను దాత పిల్లలు దేవ్‌లా అయ్యి అందరికీ ఇస్తున్నారా? ఈ విశేష సేవ చేసే అభ్యాసీ అయ్యారా? లేక రకరకాల సేవలలో నిమగ్నం అయిపోయి, ఈ సేవకు ఖాళీ మరియు అభ్యాసం తక్కువగా ఉంటుందా? ఎలాంటి సమయమో అలాంటి సేవ స్వరూపంగా మీకు మీరు అవుతున్నారా? ఒకవేళ ఎవరికైనా దాహం వేస్తుంటే మీరు గొప్ప భోజనం పెడితే సంతుష్టం అవుతారా? అలాగే వర్తమాన సమయం శాంతి మరియు శక్తి యొక్క అవసరం ఉంది. మనసాశక్తి ద్వారా ఆత్మలకి మనసాశాంతి అనుభవం చేయిస్తున్నారా? వాణీ ద్వారా చెవుల వరకు సందేశం చేరుస్తున్నారా? కానీ వాణీతో పాటూ మనసా శక్తి ద్వారా మనస్సు వరకు చేరుకున్నారా? మనస్సు యొక్క ధ్వని మనస్సు వరకు చేరుకుంటుంది. కేవలం నోటి యొక్క ధ్వని చెవులు మరియు నోటి వరకు ఉండిపోతుంది. కేవలం వాణీ ద్వారా వర్ణన శక్తి మరియు మనస్సు ద్వారా మననశక్తి, మగ్న స్వరూపశక్తి రెండు లభిస్తాయి. వారు వినేవారు మరియు వీరు తయారయ్యేవారు అవుతారు. ఇద్దరిలో తేడా వస్తుంది. కనుక సదా వాచా మరియు మనసాసేవలు రెండింటిలో వెనువెంట ఉండాలి. వర్తమాన సమయంలో విశేషంగా భారతవాసీయుల్లో ఏమి పరిస్థితి చూసారు? ఇప్పుడు శ్మశానవైరాగ్యవృత్తిలో ఉన్నారు. అటువంటి శ్మశాన వైరాగ్యవృత్తి వారిని బేహద్‌వైరాగిగా చేయటానికి స్వయం బేహద్ వైరాగ్యవృత్తి కలిగినవారుగా అవ్వండి. మీకు మీరు పరిశీలించుకోండి. అప్పుడు రాగం అప్పుడప్పుడు వైరాగ్యం రెండింటిలో నడుస్తున్నామా లేక బేహద్ వైరాగిగా అయ్యామా

Created by Universal Document Converter

అని. బేహద్ వైరాగి అంటే దేహరూపీ ఇంటితో కూడా వైరాగ్యం రావాలి. దేహం కూడా బాబాది, నాది కాదు. ఇంత దేహాభిమానానికి అతీతం అవ్వాలి. బేహద్ వైరాగి ఎప్పుడూ కూడా సంస్కారాలకు, స్వభావాలకు, సాధనాలకు, దేనికీ వశీభూతం కారు. అతీతంగా అయ్యి యజమాని అయ్యి సాధనాల ద్వారా సిద్ధిస్వరూపంగా అవుతారు. సాధనాన్ని విధిగా చేసుకుంటారు. విధి ద్వారా స్వ ఉన్నతి యొక్క వృద్ధి, సిద్ధిని పొందుతారు. ఆధారం నిమిత్తంగా ఉంటుంది. కానీ ఆధారం కాదు. ఆధారానికి ఆధీనం అవ్వటం అంటే వశీభూతం అవ్వటం. వశీభూతం యొక్క అర్థం - ఎలా అయితే భూతం పరవశం మరియు అలజడి చేస్తుందో అలాగే ఏ సాధనాలు లేక స్వభావ సంస్కారాలు, సంపర్కానికి వశీభూతం అయితే భూతం సమానంగా అలజడి మరియు పరవశం అవుతారు. బేహద్ వైరాగి ఆత్మ సదా చేయించే వారు చేయిస్తున్నారు అనే ఆనందంలో మనసాయోగి కంటే కూడా పైకి ఎగిరే యోగిగా ఉంటారు. ఎలా అయితే హద్దు యొక్క హఠయోగం విధి ద్వారా భూమి, అగ్ని, నీరు అన్నింటికంటే ఉన్నతమైన ఆసనధారిగా చూపిస్తారు. దానిని యోగసిద్ధస్వరూపంగా భావిస్తారు. అది అల్పకాలిక హఠయోగవిధి. ఇలా బేహద్ వైరాగ్యవృత్తి ఆత్మలు ఈ విధి ద్వారా దేహాభిమానం యొక్క భూమి నుండి, మాయ యొక్క రకరకాల వికారాల యొక్క అగ్నికి అతీతంగా, రకరకాల సాధనాల సాంగత్యంలోకి రావటం నుండి అతీతంగా అవుతారు. ఎలాగైతే నీటి యొక్క ప్రవాహం అందరినీ తనవైపు ఆకర్షిస్తుందో అలాగే ఏ రకంగానైనా అల్పకాలిక ప్రవాహం తనవైపు ఆకర్షితం చేయకూడదు. అలా నీటి ప్రవాహానికి పైకి ఎగిరే వారినే ఎగిరే యోగి అంటారు. ఈ అన్నిసిద్ధులు బేహద్ వైరాగ్యం యొక్క ద్వారా లభిస్తాయి.

బేహద్ వైరాగి అంటే ప్రతి సంకల్పం, మాట, సేవలో బేహద్ వృత్తి, స్మృతి, భావన మరియు కామన ఉండాలి. ప్రతి సంకల్పం బేహద్ సేవలో సమర్పితం చేయాలి. ప్రతి మాటలో నిస్వార్థభావన ఉండాలి. ప్రతి కర్మలో చేయించేవారు చేయిస్తున్నారు - ఈ వైబ్రేషన్ అందరికీ అనుభవం అవ్వాలి. వీరినే బేహద్ వైరాగి అంటారు. బేహద్ వైరాగి అంటే నాది అనేది తొలగిపోవాలి. బాబాది అనేది రావాలి. ఎలా అయితే హద్దులోని జపం జపిస్తారో అలాగే హద్దులోని స్మృతి స్వరూపంగా ఉండాలి. ప్రతి సంకల్పం, ప్రతి శ్వాస, బేహద్ మరియు బాబా ఇమిడి ఉండాలి. హద్దు యొక్క వైరాగి, శ్మశానవైరాగి ఆత్మలకి వర్తమాన సమయం శాంతి మరియు శక్తిదేవ్ అయ్యి బేహద్ వైరాగిగా చేయండి. కనుక వర్తమాన సమయంలో పిల్లల ఫలితం ఏమిటి? ఈ టీ.వి. బాప్‌దాదా చూసారు. మరియు పిల్లలు ఇందిరాగాంధీ యొక్క టీ.వి. చూసారు. సమయాన్నను సరించి చూసారు. జ్ఞానం కోసం చూసారు. సమాచారం కోసం చూసారు. దీనిలో ఏమి నష్టంలేదు కానీ ఏమయ్యింది? ఏమౌతుంది? ఈ రూపంతో చూడకూడదు. జ్ఞాన స్వరూపులై ప్రతీ దృశ్యాన్ని కల్పపూర్వం స్మృతిలో చూడండి. బాప్‌దాదా పిల్లలని ఎలా చూశారు? పిల్లల దృశ్యం కూడా రమణీయంగా ఉంది. మూడు రకాల ఫలితం చూశారు. 1. నడుస్తూ నడుస్తూ సోమరితనం యొక్క నిద్రలో నిద్రపోయే ఆత్మలు. కొంతమంది నిద్రపోతే ఎక్కువ ధ్వని చేస్తే, బాగా కదిపితే అప్పుడు లేస్తారు. కానీ ఏమవుతుంది? కాసేపు మేల్కొంటారు తర్వాత నెమ్మది నెమ్మదిగా సోమరితనం యొక్క నిద్రలో నిద్రపోతారు. దుప్పటి కప్పుకుని నిద్రపోవటం అంటే ఇదే. ఇప్పుడు రిహార్సల్స్ జరుగుతున్నాయి, అంతిమంలో ఇంకా జరుగుతుంది. ఇప్పుడైతే లేపినా కానీ ముఖం కప్పుకుని నిద్రపోతున్నారు. ఇవన్నీ జరగవలసినవే జరుగుతున్నాయి, పురుషార్థం అయితే చేస్తున్నాం,


Created by Universal Document Converter

ఇక ముందు కూడా చేస్తాం. సంగమయుగంలో పురుషార్థం అయితే చేయవలసిందే ఇలా అంటారు సోమరితనంతో నిద్రపోయే ఆత్మలు. ఇతరులు మేల్కోవటం చూస్తారు. మామూలుగా కూడా దుప్పటి తొలగించి ఒకరినొకరు చూసుకుని నిద్రపోతుంటారు కదా! అలాగే వీరు కూడా ఇలా అనుకుంటారు – విశేషమైన వారు కూడా ఈ వేగంతోనే నడుస్తున్నారు అని ఇతరుల బలహీనతను చూసి తండ్రిని అనుసరించటానికి బదులు అక్కయ్యలను అన్నయ్యలను అనుసరిస్తున్నారు మరియు వారి బలహీనతలను అనుసరిస్తున్నారు. ఇలాంటి సంకల్పాలు చేస్తూ సోమరితనం యొక్క నిద్రలో నిద్రపోతున్నారు. కానీ కొందరు ఉత్సాహ ఉల్లాసాలతో సోమరితనపు నిద్రని త్యాగం చేస్తున్నారు. అలజడి జరిగి కదిలారు లేచారు ముందుకి వెళ్ళారు. కానీ మద్యమధ్యలో సోమరితనం యొక్క సంస్కారం ఆకర్షిస్తూనే ఉంటుంది. తర్వాత మరలా అలజడి తర్వాత మరలా ముందుకి వెళ్ళటం. సేవ కోసం రకరకాల పద్ధతులు ఆలోచించాలి మరియు చేయాలి. విశ్వం మొత్తానికి శాంతి మరియు సహాయాన్ని ఇచ్చేవారు మీరు. ధైర్యం పెట్టుకునేవారు ఇతరులకు ధైర్యం ఇచ్చేవారు. కానీ శ్మశాన వైరాగ్యం, శ్మశాన తీవ్రపురుషార్థం, శ్మశాన ఉత్సాహ ఉల్లాసాలు ... ఈ అలల్లో నడవటం కాదు. సదా స్వ స్థితి యొక్క శక్తి ద్వారా పరిస్థితిని పరివర్తన చేసే విశ్వపరివర్తకుడిని అనే స్మృతిలో ఉండండి. పరిస్థితి స్థితిని ముందుకి తీసుకువెళ్ళాలా లేక వాయుమండలం మాస్టర్ సర్వశక్తివంతులను నడిపించాలా? మనుష్యాత్మల వలె శ్మశాన వైరాగ్యం, అల్పకాలిక వైరాగ్యం ఇది పూర్వాత్మల కర్మ కాదు. సమయం రచన, మీరు మాస్టర్ రచయిత. రచన రచయితని ముందుకి తీసుకువెళ్ళటం అంటే అది రచయిత యొక్క బలహీనత. శ్రేష్ఠ సంకల్పం ద్వారా సమయాన్ని పరివర్తన చేసేవారు మీరు. సమయం విశ్వపరివర్తక ఆత్మలైన మీకు సహయోగి. అర్థమైందా! సమయాన్ని చూసి ముందుకి వెళ్ళటం, సమయం మిమ్మల్ని కదిలించటం కాదు. స్వయం ముందుకి వెళ్ళి సమయాన్ని సమీపంగా తీసుకురండి. ఇప్పుడు ఏమవుతుందో అనే ప్రశ్న అందరికీ వచ్చింది. కానీ ప్రశ్నని ఫుల్‌స్టాప్ రూపంలో పరివర్తన చేసుకోండి. ఇది ఫుల్‌స్టాప్ (బిందువు) పెట్టటం. ఇలాంటి సమయంలో ఏమవుతుంది అనే ప్రశ్న రాకూడదు. కానీ ఏమి చేయాలి? నా కర్తవ్యం ఆ సమయంలో ఏమిటి? అని ఈ సేవలో నిమగ్నం అవ్వండి. ఎలా అయితే అగ్నిని ఆర్పేవారు అగ్నిని ఆర్పటంలోనే నిమగ్నం అవుతారు. ఇది ఏమయ్యిందని ప్రశ్నించరు. తమ సేవలో నిమగ్నం అయిపోయారు కదా! అలాగే ఆత్మికసేవాధారి యొక్క కర్తవ్యం ఆత్మిక సేవలో నిమగ్నం అవ్వాలి. ప్రపంచం వారికి కూడా అతీత స్థితి అనుభవం అవ్వాలి. అర్థమైందా? అయినప్పటికీ సమయం అనుసరించి చేరుకున్నారు కదా! పరిస్థితి ఎలాంటిదైనా కానీ డ్రామా కలయిక జరిపించింది. చేరుకున్నారు కనుక అదృష్టవంతులయ్యారు. మా భాగ్యం కనుక చేరుకున్నాం అని సంతోష పడుతున్నారు కదా! మధువనం యొక్క వెలుగు పిల్లలే. మధువనం యొక్క శృంగారం మధువనం చేరుకున్నారు. కేవలం మధువనం బాబా కాదు, మధువనం పిల్లలు కూడా.

నలువైపుల సంకల్పం ద్వారా, స్నేహం ద్వారా ఆకారి రూపం ద్వారా చేరుకున్న పిల్లలకు బాప్‌దాదా సదా అచంచల భవ, బేహద్ వైరాగి భవ, సదా ఎగిరే యోగీ భవ యొక్క వరదానం ఇస్తున్నారు. సదా హద్దులేని స్మృతి స్వరూపంగా అయ్యేవారికి, సోమరితనం మరియు బద్ధకం యొక్క నిద్రాజీత్ ఆత్మలకి, సదా బేహద్ స్వరూప పూర్వ మరియు పూజ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter